18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 2 ఫిబ్రవరి 2025 | పేజీలు 10

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

**సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత**

**మహిళలకు జాకెట్, పసుపుకుంకుమ**

**రాష్ట్ర ప్రభుత్వం తరపున ముగ్గురు మంత్రులు బ్రహ్మోత్సవాలు కమిటీ సభ్యులుగా ఏర్పాటు**

**సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే బొజ్జలు వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుంచి ప్రారంభమై 13 రోజులు పాటు వైభవంగా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అందరిదీ అని సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని. 13 రోజులు బ్రహ్మోత్సవాలులో సుమారు పదిలక్షలు మంది స్వామి దర్శనార్థం వస్తారని, ప్రధానమైన మహాశివరాత్రి రోజు సామాన్య భక్తులతో పాటు ఉమ్మడి పార్టీ శ్రేణులు విఐపిలు వస్తారని వారికి టైం స్లాట్ కేటాయించి దర్శనాలు చేయించాలని కోరారు. శనివారం శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖలు అధికారులతో దేవాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ఈఓ బాపిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ, ఆర్డిఓ. మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. 24, 25, 26 ప్రధానమైన మూడు రోజుల్లో స్వామి అమ్మవారు దర్శనార్థం విచ్చేసిన మహిళలందరికీ ఉచితంగా పసుపు కుంకుమ, గాజులు, జాకెట్, ప్రసాదాలు అందించాలని. 13 రోజులు పాటు విచ్చేసిన భక్తులందరికీ ఉచితంగా స్వామి లడ్డు ప్రసాదం అందించడం జరుగుతుందన్నారు. వాహనాలు పార్కింగ్ నుంచి భక్తులను ఉచిత మినీ బస్సులు ద్వారా ఆలయానికి తీసుకురావడం జరుగుతుందని తిరిగి సంతోషంగా గమ్యానికి చేర్చే విధంగా సుమారు 350 నుంచి 400 వరకు ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వచ్చిన భక్తులందరికీ బస సౌకర్యం, భోజనసౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. 14 సంవత్సరాలు లోపు చిన్నారులకు జియో జ్జిపిఎస్. సిస్టంతో ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తిచేయాలని కోరారు. తిరుపతి కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కమిషనర్‌ను ఫెస్టివల్ స్పెషల్ అధికారిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రధాన రహదారులలో జరుగుతున్న రోడ్ మరమ్మతులు వేగవంతం చేయాలన్నారు. పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రహదారులతో పాటు నాలుగు మాడవీధులు 24/7 మూడు విడతలగా సిబ్బంది విధులు నిర్వహిస్తారని మున్సిపల్ తరఫున భక్తులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.

**ప్రత్యేక నిఘా నీడలో బ్రహ్మోత్సవాలు...** జిల్లా ఎస్పి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందితో

మిగతా 8లో

# మేఘ నిర్వాకం..!

**గ్రామాలు బహుదూరం ప్రజల ఆందోళన**




**గూడూరు, మేజర్‌న్యూస్:** రహదారులు నాగరికథకు చిహ్నాలు ఒకప్పుడైతే.. ఇప్పుడు ఆ రహదారులే ప్రజల అగచాట్లకు కారణం అవుతున్నాయి. డివిజన్ పరిధిలో రెండుప్రధాన జాతీయ రహదారులు నిర్మాణం శరవేగంగా సాగుతున్నాయి. ఈ రహదారుల నిర్మాణం కోసం ఆయా మార్గాల్లోని గ్రామాల ప్రజలు ఇష్టం ఉన్నా లేక పోయినా ప్రభుత్వం ఇచ్చిన పరిహారంతో తృప్తి పడి భూములు అప్పగించారు. ఈ రహదారుల నిర్మాణంతో తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అయితే ఎన్‌హెచ్ అధికారులు ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో గ్రామాలు..ప్రజలను వేరు చేసిది రూపాకల్పన చేయడంతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. గుత్తేదారు మేఘ ప్రతినిధులను అడిగితే తమకు ఎన్‌హెచ్ అధికారులు ఇచ్చిన ప్రాజెక్ట్ నివేదిక ప్రకారం రహదారినిర్మాణం చేస్తున్నామని ఇపుడు మార్పు చేయలేమని నిర్లక్ష్యంగా సమాదానం చెపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిల్లకూరు మండలం తొణుకుమాల పంచాయతీ మీదుగా వరగలి రహదారి నుంచి పోర్టుకు నాలుగు వరుసల రహదారి వెళుతుంది. పంచాయతీ పరిధిలోని ఉడతావారిపార్లపల్లి వద్ద రహదారి గ్రామ ప్రధాన రహదారిని దాటి వెళుతుంది. కోట మండల ప్రధాన రహదారి నుంచి చిన్నకట్టువపల్లి వరకు ఈ రహదారిని నిర్మించి ఉన్నారు. గ్రామాల మధ్య అంతర్గత దూరం తగ్గించాలన్నలక్ష్యంతో అప్పట్లోనే రాష్ట్ర ప్రభుత్వం రహదారి నిర్మించడంతో ఇటు చిల్లకూరు మండలంలోని గ్రామాలతోపాటు కోట మండలంలోని పలు గ్రామాలకు దగ్గర మార్గంగా అనుసంధానం ఏర్పడింది. తొణుకుమాల నుంచి తిక్కవరం వద్ద మండల ప్రధాన రహధారికి ఈ రోడ్డు మీదుగా వెళితే కేవలం 500 మీటర్ల దూరం ఉంటుంది. అయితే ప్రస్తుతం ఆధునిక హంగులతో నిర్మిస్తున్న

మిగతా 2లో

## ఎస్సీ, బీసీ, మైనారిటీలకు మెరుగైన జీవనోపాధులు

**కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎస్సీ, బీసీ, మైనారిటీలకు మెరుగైన జీవనోపాధుల కల్పనలో భాగంగా ఎస్సీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా విరివిగా ఋణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బ్యాంకర్‌లకు సూచించారు. శనివారం ఎస్సీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుపై సంక్షేమ శాఖ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు, బ్యాంకర్‌లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, బీసీ, మైనారిటీల జీవనోపాధులు మెరుగు పడడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బిసి కార్పొరేషన్ కింద అర్హత ఉన్న ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల వారికి 50 శాతం సబ్సిడీ కింద ఋణాలు మంజూరు చేస్తామన్నారు. బీసీ కార్పొరేషన్



మిగతా 2లో

## బీసీలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

**నాడు ఎన్టీఆర్.. నేడు చంద్రబాబు పాలనలో బీసీలకు ప్రత్యేక స్థానం**

**మాజీ ముఖ్యమంత్రి జగన్ బీసీలను నట్టేట ముంచారు**

**బీసీ కార్పొరేషన్‌కు రూ.896.79 కోట్లు కేటాయింపు పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** బీసీలను అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తమదేనని బీసీలు అందరికీ తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లుగా మారిందని గతంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పాలనలోనూ, నేడు నారా చంద్రబాబు కూటమి పాలనలోనూ తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఒక ప్రత్యేక స్థానం కల్పించి, వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులసమావేశంలో గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ గత పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలను బలి పశువులుగా మార్చుకొని వారికి తీవ్రమైన అన్యాయం చేయడమే కాకుండా వారికి సంబంధించిన నిధులను సైతం పక్కకు మళ్లించి దగా చేశారని పేర్కొన్నారు. గత రాక్షస పాలనలో బీసీలందరూ బలహీనులుగా మిగిలిపోయారే గాని ఏ రంగంలోనూ వారిని ఎదగనీయ కుండా చేసిన ఘనత గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చేరుతుందన్నారు. అయితే తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి కంకణ బద్ధులై బీసీ కార్పొరేషన్‌కు రూ.896.79 కోట్ల నిధులను కేటాయిస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. బీసీల కోసం అధిక మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం బీసీలకు కనీస స్థాయిలోనూ అండగా నిలవలేదని, పదవులన్నీ ఒకే వర్గానికి కట్టబెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నత పదవుల్లో చాలా మంది బీసీలు ఉన్నారని విషయాన్ని

మిగతా 2లో

## తుడా టవర్స్ నిర్మాణం నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడొద్దు

**తుడా ఉపాధ్యక్షురాలు ఎన్.మౌర్య**



4లో

## ఎస్సీ, బీసీ, మైనారిటీలకు మెరుగైన జీవనోపాధులు

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా 2,800 యూనిట్లకు సబ్సిడీ కింద రూ.61.25 కోట్లు ఋణాలు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 916 క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ లకు రూ.14 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయిందని, రుణాల కొరకు కుల ధృవీకరణ, రేషన్ కార్డు, వయసు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా కలిగిన వారు 30 జనవరి 2025 నుండి 07 ఫిబ్రవరి 2025 లోపు సచివాలయాల పరిధిలో డిజిటల్ అసిస్టెంట్ సహకారంతో వెబ్ సైటు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఎస్సి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా త్వరలో సబ్సిడీతో యూనిట్ల మంజూరుకు ఎంపీడీఓలు సన్నద్ధం కావాలని బ్యాంకర్లు కూడా సహకరించా లన్నారు. ఈ సమావేశంలో ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య మైనారిటీ కార్పొరేషన్ ఈడీ హరినాథ రెడ్డి, ఎల్డిఎం హరీష్ ఉత్తర బ్యాంకుల ప్రతినిధులు వీడియోకాన్ఫరెన్స్‌లో ఎంపీడీఓలు, మున్సిపల్‌కమిషనర్లు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన అందరికీ పరిహారం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** పరిశ్రమలకు భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందిం చేందుకు కృషి చేస్తానని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కోట మండలం కొత్తపట్నం పంచాయతీ యమదిన్నెపాళెం వద్ద క్రిస్ సిటీకి భూములు కోల్పోతున్న రైతులు, క్రిస్ సిటీ గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ క్రిస్ సిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామని తెలిపారు. పరిశ్రమకు సేకరిస్తున్న భూములకు ప్రభుత్వం ఇప్పటికే 7లక్షల రూపాయలు పరిహారం ఇస్తామని ప్రకటించినా కార్యరూపం దాల్చక పోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ భూములు తీసుకున్న కెనెటా(జిందాల్) పరిశ్రమ పరిహారం ఇప్పటికీ ఇవ్వలేదని ఆందోళన వ్యక్త చేస్తున్నారు. దీనిపై ఎంఎల్ఏ గ్రామల ప్రజలకు హామీ ఇస్తూ ప్రతి గ్రామం నుంచి ఐదు మంది పార్టీలకు అతీతంగా కమిటీలు ఏర్పాటు చేసుకుని వస్తే పరిష్కారం లభిస్తుదన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి సాధ్యమైంత త్వరగా పరిహారం ఇప్పిస్తానని తెలిపారు. పనులు అడ్డుకోవడం ద్వార అభివద్ధి ఆగి పోతుందని అందరూ సహకరించాలని కోరారు.

## జనసేన సభను విజయవంతం చేయండి :ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గం సోమలలోని జెడ్పీ హైస్కూల్ ను అనుకుని ఆదివారం మధ్యాహ్నం జరిగే జనంతో జనసేన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. శనివారం మధ్యాహ్నం సభ విజయంతంపై తన నివాసంలో జనసేన నాయకులతో ఎమ్మెల్యే సమీ క్షించారు. బహిరంగ విజయవంతం అయ్యేలా ప్రతి నాయకుడు తన శక్తి మేర పనిచేయాలని ఆదేశించారు.



సమావేశం అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ జనంతో జనసేన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పార్టీ ప్రధానకార్యదర్శి నాగబాబు, జనసేన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లు హాజరు అవుతున్నట్లు తెలిపారు. జనంతో జనసేన బహిరంగ సభకు జనసైనికులు, వీరమహిళలు, ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జీలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మాట్లా డుతూ ప్రతి జన సైనికుడు ఈ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజారెడ్డి, కిరణ్ రాయల్,నైనర్ శ్రీనివాసులు, కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ, బాబ్జీ, హేమకుమార్, రాజేష్ ఆచ్చారి, మనోజ్, కిషోర్, సాయి, నీలాద్రి, ఆముదాల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని ముంగిలపట్టు పంచాయతీ కొంగరవారిపల్లిలో అధికారులు,కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీన కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం 100% పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్‌దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల 1వ తేదీన క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఫిబ్రవరి 3 వ తేదీన రద్దు చేస్తున్నట్లు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 3 వ తేదీన నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉన్నందున రద్దు చేశామని తెలిపారు. వచ్చే సోమవారం యధావిధిగా డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మేఘ నిర్వాకం..!

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు వరుసల రహదారి నిర్మిణంతో ఈ గ్రామలు అంతర్గత దూరం రెండింతలు అవుతుందని ఈ గ్రామాల ప్రజలు వాపోతు న్నారు. ఉడతావారిపాళ్లపల్లి గ్రామం వద్ద ఏర్పడుతున్న కూడలి వద్ద బాక్స్ టైపు వంతెన ఏర్పాటు చేయాల్సి ఉన్నా తమకు ప్రాజెక్ట్ రిపోర్టులో లేదంటూ రెండు కిలోమీటర్లు పైనే సర్వేసు రోడ్డులో వెళ్లా లని పేర్కొంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అదే విధంగా కలవ కొండ గ్రామం వద్ద ఇదే రహదారిలో రహదారికి అవతల ఉన్న ఊరి మొత్తం మాగాణి భూములు, చెరువుకు వెళ్లాలంటే నాలుగు కిలో మీటర్లు తిరిగి పోవాల్సిందేనని పేర్కొంటున్నారు. రహదారి నిర్మాణం వద్ద కలవకొండ గ్రామస్తులు ఆందోళన చేస్తున్నా కంటి తుడుపు చర్యలు తప్ప కార్యరూపం దాల్చడం లేదని వాపోతున్నారు. ఎన్‌హెచ్ అధికారులు వచ్చి గ్రామస్తుల ఫిర్యాదుపై రాకపోకలకు అనువుగా వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినా ఆ పని తప్ప మిగిలిన రహదారి పనులు వేగంగా సాగుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా అంకులపాటూరు గ్రామం వద్ద గ్రామస్తుల పొలాలను రెండుగా మార్చిన రహదారి రెండవ వైపుకు సాగు నీరు పోయేందుకు ఉనన్న పంట కాలువ పూడ్చి వేయడంతో రైతులు పంట వేసుకోలేక పోయారు. దీనిపై గ్రామస్తుల ఆందోళన వీరి ముందు అరణ్య రోధనగానే మారింది. దీనికతోడు చెరువు కలుజు మీదుగా వెళుతున్నా చెరువు ఆయకట్టు దెబ్బతింటుందని తెల్సి నా ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారు తోంది. చెరువు కలుజుపై వంతెన ఏర్పాటు చేస్తామని పేర్కొన్నా ఇప్పటికీ ఆ దిశగా గుత్తేదారు చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికే రోడ్డుకు ఇటు వైపు ఉన్న పొలాల కోసం పంట కాలువకు తూములు వేసిఆ అందులో నీళ్లు రాక పొలాలు బీడుగా మారాయని ఆవేదన చెందుతున్నారు. దీనికతోడు పోలాల్లోకి వెళ్లేందుకు రెండు బాక్స్ టైప్ వంతెనలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మాకు ఉపయోగ పడని ఈ రహదారులు కంటి ముందు అన్నీ ఉన్నా అనుభవించలేని మాదిరిగా తాయరైందని పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు రహదారి వెంబడి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడకుండా రాక పోకలకు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బీసీలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల తర్వాత ఇప్పుడు వైకాపా నాయకులు టీవీల ముందుకొచ్చి హామీల అమలు చేయలేదని మొసలి కన్నీరు కారుస్తున్నారని.. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా చేసింది వారే అన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూటమి ప్రభు త్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బీసీలకు బడ్జెట్లో 37వేల కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రస్తుతం బీసీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వారు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో రాయితీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నియో జకవర్గానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.8.56 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో వదిలేసిన బీసీ భవన్ ను ప్రస్తుతం పూర్తి చేసామని త్వరలోనే మంత్రుల చేత ప్రారంభోత్స వం నిర్వహిస్తామన్నారు. బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం ద్వారా యువతకు భరోసా కల్పించడం జరిగిందని, బీసీ హాస్టల్లో వసతుల కోసం రూ.25కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గీత కార్మికులకు పది శాతం కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్ర మాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు. బీసీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న వైనంపై బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశా రు. సమావేశంలో ఉమ్మడి పార్టీల బీసీ నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు అట్లూరి శ్రీనివాసులు, బీసీ నాయకులు అశోక్ ఆనంద్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శంకర్, సంతపేట ఈశ్వర్, రఘు, ప్రతిభలు పాల్గొన్నారు.

**అక్రమాలు నిగ్గు తేలుస్తాం...** ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన, అధికార దాహంతో అక్రమాలు, అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరిని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒదలదని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళంపేట అటవీ ప్రాంతాన్ని అప్పనంగా ఆక్రమించి వ్యవసాయ క్షేత్రాలు, ఫామ్‌హౌస్‌లో నిర్మించుకున్న వ్యవహారంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నిక్కచ్చిగా విచారణ చేయిస్తుందని, ప్రజల సొమ్మును తిరిగి కక్కిస్తుం దని చెప్పారు. నేరాలు-ఘోరాలతో, నేర సంబంధ నాయకులతో నిండిన నాటి వైకాపా ప్రభుత్వం ప్రజల సొమ్మును యదేచ్ఛగా దుర్వినియోగం చేసిందన్నారు. ప్రభుత్వం త్వరలోనే అక్రమాలను నిగ్గు తేలుస్తుందన్నారు.

## లక్ష్మీ నారసింహస్వామి దేవస్థానంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

మండలంలోని కుందకూరు అలిమెలి గ్రామాల మధ్యనున్న కనుమరాయకొండ వెలిసియున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ (అన్నదానం)లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. పై కార్యక్రమానికి ఉభయ దాతలుగా సైదాపురం మండలంలోని పొలూరురాజుపాళెం వాస్తవ్యులు కొండూరు శ్రీనివాసులురాజు(యోగి), స్వరూప, జాన్విక్రశ్రీ అన్నదాతలుగా వ్యవహరించారు.



## కోటలో రోడ్డు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**వాకాడు/కోట, మేజర్‌న్యూస్:** కోటలో ఒక కోటి 80 లక్షలతో చేపడుతున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులను శనివారం గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్‌కుమార్ పర్యవేక్షించారు. ముందుగా కోట పట్టణంలోని దివంగత నల్లప రెడ్డి గోపాల్‌రెడ్డి 37వ వర్ధంతి పురస్కరించు కుని గోపాల్ రెడ్డి విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరధ రామిరెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, దారా సురేష్, కోకొల్లు మధు యాదవ్, మరి బాలయ్య తిరుమూరు మురళి, తీగల సురేష్ బాబు పాల్గొన్నారు.

## రజక సంఘాల సమాఖ్య నియోజకవర్గం అధ్యక్షునిగా రమేష్ బాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రజక సంఘం సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు శన్ముగం ఆధ్వర్యంలో శనివారం చిత్తూరు పట్టణంలో జరిగిన ఎన్నికలలో పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా రమేష్‌బాబు చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగరాజ నియమితులయ్యారు. రజకసంఘాల సమాఖ్య వ్యవస్థాపక చైర్మన్ షణ్ముగం ఆధ్వర్యంలో బిసి కార్పొరేషన్ ఇడి శ్రీదేవిని కలిసి పుంగనూరు దోభి ఘాట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందనిఅదేవిధంగా, దోభి ఘాట్‌కి సంబంధించిన ఆక్రమణ సమస్యల గురించి అధికారులకు వివరించడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పై విషయంపై జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి ఒక వారం రోజులలో పుంగనూరుకి వచ్చిప్రత్యక్షంగా ధోబి ఘాట్ నుపరిశీలిస్తానని ధోబి ఘాట్ మరమ్మత్తుల కోసం తక్షణ మూడు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని తలిపారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, నాగరాజ, గణేష్, శ్రీనివాసులు, వెంకటరమణ పాల్గొన్నారు.

## ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తడ, మేజర్‌న్యూస్:** తడబజారు వీధిలో అనుమానస్పదంగా తిరుగుతున్న తమిళనాడుకు చెందిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కె.కొండప్ప నాయుడు వివరాల మేరకు పోలీసులకు రాబడిన సమాచారం మేరకు తడ హెడ్ కానిస్టేబుల్ ఎం గురుస్వామి తమ సిబ్బందితో మరియు మధ్యవర్తులతో తడ బస్టాండ్ సెంటర్ కాళహస్తి రోడ్డుకు పోయేసరికి తమిళనాడుకు చెందిన సతీష్ కుమార్, హరీష్, నవీన్ కుమార్ ముగ్గురు పెద్ద కత్తిని చేతుల పెట్టుకొని తిరుగుతుండడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరిపై తమిళనాడులోని పలు పోలీస్ స్టేషన్లో అనేక కేసులు ఉన్నట్లు అందుకు గాను తమిళనాడు పోలీసులు నిఘా ఉంచడంతో తడలో అయితే ఎవరు గుర్తించరని నేరం చేసేందుకు సులభంగా ఉంటుందని తిరుగుతున్నట్లు పోలీసులకు తెలిపారు. వారిపై ఎస్ఐ కె.కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలం కావలివారిపల్లి పంచాయతీ లింగనపల్లెలో కొత్త వితంతు పెన్షన్ జే.నారాయణరెడ్డి మరణించడంతో వాళ్ళ భార్య రాధమ్మకి వితంతు పెన్షన్‌ను శనివారం ఇచ్చారు. ఇది మంచి ప్రభుత్వం అనడానికి నిదర్శనం భర్త మరణించిన మరుసటి నెలకే పెన్షన్ ఇప్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే నానికి ధన్యవాదాలు తెలిపిన పెన్షన్ అభ్యర్థి జె.రాధమ్మ. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రిప్రభాకర్ పంచాయతీ సెక్రెటరీ బషీర, రూపేష్, లక్ష్మి, జగదీష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకోండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో బీసీ, బ్రాహ్మణ, కమ్మ,రెడ్డి, వైశ్య,కాపు(బలిజ తెలగ మరియు ఒంటరి), క్షత్రియ, ఈబీసీలకు స్లాబ్-1 కింద 35 లోన్లు-లోను మొత్తం 2 లక్షల వరకు (మీరు తీసుకున్న అలోనులో 50% లేదా గరిష్టంగా కాపు కార్పొరేషన్‌కు 1 లక్ష రూపాయల సబ్సిడీ ఇతర కార్పొరేషన్‌లకు 75,000 సబ్సిడీ) కలవు. రుణాలు కావలసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని గూడూరు ఎంపీడీవో వెంకటేశ్వర్లు శనివారం పేర్కొన్నారు. స్లాబ్-2 కింద 15 లోన్లు-లోను మొత్తం 3 లక్షల వరకు(మీరు తీసుకున్న లోన్ మొత్తంలో 50% లేదా గరిష్టంగా కాపు కార్పొరేషన్‌కు 1,50,000 సబ్సిడి ఇతర కార్పొరేషన్లకు 1,25,000 సబ్సిడీ) కలవు. స్లాబ్-3 కింద 7 లోన్లు-లోను మొత్తం 5 లక్షల వరకు ( మీరు తీసుకున్నటువంటి లోనలో 50% లేదా గరిష్టంగా కాపు కార్పొరేషన్ కు 2,50,000 సబ్సిడీ మరియు ఇతర కార్పొరేషన్లకు 2,00,000 సబ్సిడీ) కలవు.వివిధ బ్యాంకుల నందు మూడు స్లాబులకు కలిపి మొత్తం 57లోన్లు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్నవారు ఓబీఎంఎంఎస్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వయస్సు 21-60 సంవత్సరాలు, కాపు కార్పొరేషన్‌కు మాత్రం 21-50 సంవత్సరాలు, జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్కు, ఫోటో, ఆధార్‌తో లింక్ అయినటువంటి మొబైల్ నెంబర్, మీ సచివాలయాలలో డిజిటల్ /వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించి లోన్లకు నమోదు చేసు కోవచ్చున్నారు.

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా పెంచలయ్య

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ఏసుపాక పెంచలయ్య ఎన్నికైన సందర్భంగా ముందుగా "భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా మన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కలసి శాలువా కప్పి'పూల మాలలు , బొకేలతో అభినందనలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నాకు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యునిగా అవకాశం కల్పించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.




# పేదరికాన్ని జయించిన పూర్ణిమ

**పట్టుదల ఉంటే సాధించలేనిదేమి లేదు**
**రూ. 9.02 లక్షల ప్యాకేజితో ఉద్యోగం**
**ఆనందంతో హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు దళితవాడకు చెందిన మూరతొట్టి సిద్దయ్య గాయత్రి దంపతుల కుమార్తె మూరతొట్టి పూర్ణిమ పేదరికాన్ని జయించిది. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబంలో జన్మించిన పూర్ణిమ పట్టుదల ఉంటే దేనినైనా సాధించగలము అని నిరూపించింది. సొంత గ్రామమైన చెంబేడు పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకొని పలమనేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ చివరిసంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్యామండలి రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నికల్ కళాశాలలో డిప్లమాఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం విద్యార్థులకు టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు రాష్ట్రంలోని అన్ని కళాశాలలో 1200మంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో 15 మంది విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారు.

ఇందులో చెంబేడు గ్రామానికి చెందిన మూరతొట్టి పూర్ణిమ 15మందిలో ఒకరిగా నిలిచింది. వీరికి వార్షిక వేతనంగా రూ.9.02లక్షలను అందజేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. పేదరికాన్ని చిన్నప్పుడు నుంచి చూసిన పూర్ణిమ. బాగా చదివి మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కష్టాలను తీర్చే లక్ష్యంగా కృషి చేసింది. పేదరికం వెంటాడినా తాను అనుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ శ్రమించి ఉద్యోగం తెచ్చుకున్నందుకు వారి తల్లిదండ్రులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో అథ్లెటిక్ మీట్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల




గూడూరులో అథ్లెటిక్ మీట్ శనివారం నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, నారాయణ ఫార్మసీ కళాశాల విద్యార్థులు హాజరైనారు. వివిధ ఈవెంట్స్ 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 400 మీటర్ల రిలే, లాంగ్ జంప్, షాట్‌పుట్, 100 మీటర్ల రిలే, జావెలిన్ త్రో మొదలగు ఈవెంట్స్‌లో 600మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముగింపు ఫంక్షన్‌కి ముఖ్యఅతిధిగా హాజరైన. డా. గీతా కుమారి, డిఎస్పి గూడూరు మాట్లాడుతు క్రీడలు మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే ఇది మనల్ని ఆరోగ్యంగా, చురుకుగా ఉంచుతుంది. ఆరోగ్యవంతమైన శరీరం ఉన్నప్పుడే మనం మానసిక దృడత్వం కలిగి ఉండగలం. మనం శరీరకంగాను మానసికంగాను దృఢత్వంగా ఉన్నప్పుడే గొప్ప విజయాలు మనకు వస్తాయి అని తెలియజేసారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.జెవి.భాస్కర్ మాట్లాడుతు విద్యార్థులు ట్రోఫీలు లేదా బహుమతులు గెలుచుకునే లక్ష్యంతో తరచుగా పోటీ క్రీడా కార్యకలాపాలలో పాల్గొనాలని, పోటీలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ క్రీడలు మన సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి, క్రీడలు మన నైపుణ్యాన్ని వెలికితీస్తాయి అని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, స్పోర్ట్స్ ఇంఛార్జ్ డా.డి.రాజేష్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్స్ రాఘవయ్య, సౌమ్య, అధ్యాపక, అధ్యాపకేతర ఎ.ఓ.యం సుధీర్, ఎ.ఓ.కొండారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాల ప్రదర్శనను విజయవంతం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించనున్న భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుల వర్ణ చిత్రాల ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎఫ్ఎఫ్ఈ నిర్వహణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు ఎండి. అబ్దుల్ రహీం, షేక్ కాలేషా, నాశిన భాస్కర్‌గౌడ్, డేగా రవి రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ సౌజన్యంతో ఎఫ్ఎఫ్ఈ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీలలో గూడూరు షాదీమంజిల్లో స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాల ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలు, కళాశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై చరిత్రకు అందని ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 8, 9 తేదీలలో గూడూరు, షాదీమంజిల్‌లో ప్రముఖ చరిత్రకారులు, చరిత్ర పరిశోధకులు సయ్యద్ నశీర్ అహమ్మద్ రూపొందించిన చరితార్థులు 1, 2 ఆల్బమ్స్‌లోని భారత స్వాతంత్ర్య సమరయోధుల 325 వర్ణ చిత్రాలతో పాటు మరో 75స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలతో కలిపి మొత్తం 400 చిత్రాలు వారి జీవిత చరిత్రలతో కూడిన వర్ణ (కలర్) చిత్ర పటాల ప్రదర్శనను ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో కమిటీ, ప్రజా సంఘాలు కలిసి నిర్వహించనున్నాయన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు ఎండి. అబ్దుల్ రహీం, షేక్ కాలేషా, నాశిన భాస్కర్ గౌడ్, డేగా రవి రాఘవేంద్ర, నాజర్, జహాంగీర్, యస్థాని, జమాలుల్లా, అన్వర్ బాష, సద్దాం హుస్సేన్, అల్లీ హుస్సేన్, ఖాజా హుస్సేన్, షాహిద్ పాల్గొన్నారు.



# రేణిగుంటలో జోరుగా కల్తీ మద్యం అమ్మకాలు

**మందుబాబులను నిండా ముంచేస్తున్న మద్యం దుకాణదారులు**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మందు బాబులకు వరాల జల్లు కురిపించిన ఎన్నికల అనంతరం మద్యం దుకాణ వ్యాపారులు వరాల జల్లులను తుంగలో తొక్కుతున్నారు. ఎన్నికల సమయంలో మందు బాబులకు నాణ్యమైన మద్యంను సరసమైన ధరలకు అందిస్తామని హామీతో ప్రభుత్వ మద్యం దుకాణాలను తొలగించి ప్రైవేట్ వ్యక్తులు చేతులకి టెండర్ల ద్వారా మద్యం దుకాణలు నడిపిస్తూ ఉంటే ఇదేఅదునుగా చూసుకున్న కొందరు మద్యం దుకాణాల వ్యాపారులు భారీగా నకిలీ మద్యం అమ్మకాలను సాగిస్తూన్న ఘటన రేణిగుంట పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. మందుబాబుల నుండి కొన్ని డిమాండ్ కలిగిన మద్యం బ్రాండ్లలో (మాన్షన్ హౌస్ బ్రాందీ) బాటిల్లో కల్తీ రావడంతో మందుబాబులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఇదేనా నాణ్యమైన మద్యం అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇకపైన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు కల్తీ మద్యాన్ని నివారించాలని అధికారులను కోరుకుంటున్న మందు బాబులు. ఈ ఘటనపై ఎక్సైంజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సానాయుడుని వివరణ కోరగా నా దృష్టికి ఇంతవరకు రాలేదు ఇక అది మద్యం దుకాణం తనిఖీ చేసి నిజమని తెలిసి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.





# తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి: ఎమ్మెల్యే గురజాల

## - నగరంలో రూ.కోటి విలువైన పనులకు ప్రారంభోత్సవాలు చేసిన జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెదేపా అంటేనే అభివృద్ధి.. అభివృద్ధి అంటే తెదేపా అని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో రూ.1.02 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరులో గత ఐదేళ్లలో అభివృద్ధి అనే పదం జనం మర్చిపోయారని కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో అభివృద్ధి పనులు చేసి చూపించామన్నారు. నగరంలో లైటింగ్ వ్యవస్థను మెరుగుపరుస్తామని గతంలోనే చెప్పామని, చెప్పినట్లే ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేశామన్నారు. రెండవ దశలో మిగిలిన పనులను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో గత ఐదు ఏళ్లలో లేని విధంగా వివిధ కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ నిధుల ద్వారా వేల మందికి లబ్ధి కలుగుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న నాలుగున్నర సంవత్సరాలు అభివృద్ధిని కొనసాగిస్తామని చెప్పారు. శనివారం ఎమ్మెల్యే నలంద నగర్ లో సిమెంట్ రోడ్డు, జయనగర్ కాలనీలో సిమెంట్ కాలువ, ఆర్టీసీ బస్టాండ్ రోడ్లో తిమ్మారెడ్డి సర్కిల్ గ్రీనరీ, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, దుర్గా నగర్ కాలనీలో సిమెంట్ డ్రైనేజీ, పలమనేరు రోడ్డులో సిమెంటు కాలువ, సంతపేట పాంచాలిపురంలో సిమెంట్ కాలువలకు ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నగరపాలక అధికారులు, కార్పొరేటర్లు, ఇన్చార్జులు , ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# తుడా టవర్స్ నిర్మాణం నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడొద్దు

## : తుడా ఉపాధ్యక్షురాలు మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డులో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో రాజీ పడొద్దని తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. ప్లాన్, ఎలివేషన్ తదితర అంశాలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. వీలైనంత త్వరగా పనులు చేస్తే విక్రయానికి వేలం నిర్వహించెందుకు వీలుంటుందని అన్నారు. సమావేశంలో సెక్రటరీ వెంకట నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, అడ్వైజర్ రామకృష్ణ రావు, డిఈ బాషా, ఏఈ షణ్ముగం, కెపిసి సంస్థ ఈడి సుశీల్‌కుమార్, తదితరులు ఉన్నారు.





## చీకళ్ళదిబ్బ ప్రయాణీకుల విశ్రాంతి భవనం

# ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం

**కోట మేజర్‌న్యూస్ :** మండలంలోని చీకళ్ళదిబ్బ గ్రామం వద్ద దివంగత చిల్లకూరు రామసుబ్బారెడ్డి, చిల్లకూరు సుశీలమ్మ జ్ఞాపకార్థం టీడీపీ నాయకులు చిల్లకూరు దశరధరామిరెడ్డి, చిల్లకూరు వెంకటేశ్వరమ్మల సొంత నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను శనివారం గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం తన సొంత నిధులతో బస్సు షెల్టర్ ను కట్టించిన దసరదరామి రెడ్డి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా గ్రామస్తులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చీకళ్ళదెబ్బ గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు చిల్లకూరు దశదరామిరెడ్డి దాతృత్వం పలకలు పెన్సిళ్లు,నోట్ బుక్స్ ఎమ్మెల్యే ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిల్లకూరు దశరధ రామిరెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, పలగాటిభాస్కర్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అవ్వాతాతల కళ్లలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నెలవల

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎక్కడా పేదరికం ఉండకూడదన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారని అవ్వ తాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వా లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మండల పరిధిలోని నెమళ్లపూడి, కర్రబల్లవోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిద్దలూరు ఉదయ్ భాస్కర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, కొప్పుల ముని రాజా ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు. నెమళ్లపూడి గ్రామానికి రూ 12లక్షలతో నూతనంగా రహదారి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నెలలో ఒకటో తారీఖు ముందే ఇంటింటికీ వెళ్లి పింఛన్ పంపిణీ చేయడమనేది దేశ చరిత్రలో ప్రథమని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికతో అడుగులు వేస్తోందని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ఆమె తెలిపారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించి పదవులు అందించడం జరుగుతుందన్నారు. టీడీపీలో 40ఏళ్ళుగా పనిచేస్తున్న తిరుమూరు సుధాకర్ రెడ్డికి శ్రీ చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పదవిని అందించనున్నట్లు తెలియజేశారు. ఎంపీడీవో విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, పార్థసారథి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, కనుమూరు గొపాల్ రెడ్డి, ఎద్దుల ధనుంజయ రెడ్డి, సర్పంచ్ ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు దువ్వూరు పవిత్ర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, రవీంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తేదేపా సీనియర్ నేత డాక్టర్ దార అంకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, అధికారులకు ఎపివో ఉషా రాణి, గుర్రం కొండ ఉప సర్పంచ్ వినోద్ కుమార్ , ప్రభాకర్ నాయుడు,నాయుడు, మాజీ సర్పంచ్ పరాంధమ రాజు, కార్తీక్ రాజు, రాజుపాలెం ఆయకట్టు ఛైర్మన్ ఏడుకొండలు, షేక్. రఫీ, మల్లికార్జున్ రాజు, ఎస్ఎం వినయ్ కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.



# శివయ్య సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మాయి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, అడిషనల్ డిస్టిక్ కోర్టు జడ్జి శ్రీనివాస్ నాయక్ ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న హై కోర్టు రిటైర్డ్ జడ్జి

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ కమిషన్ హై కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# బడ్జెట్లో ఏపీకి వరాల జల్లు కురిపించిన కేంద్రం

## - ప్రగతిశీల బడ్జెట్ అని హర్షం వ్యక్తం చేసిన చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025- బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. నూతన ఏడాదిలో ఈ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు.. మోదీ సర్కార్ వరాలు జల్లు కురిపించడం పై హర్ష వ్యక్తం చేశారు. రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం అంచనాలను సవరించేందుకు కేంద్రం ఎట్టకేలకు ఆమోదం తెలిపిందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించినట్లు పేర్కొన్నారు. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పినట్లు వెల్లడించారు. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులను ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఏపీకి ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే...పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు,జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు,లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు 2025 -ఆర్థిక బడ్జెట్లో కేటాయింపులు జరపడం ఆంధ్రప్రదేశ్ పై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన వివరించారు.

సూర్య
www.suryaa.com




# పాఠశాలల విలీనం వద్దు

## – విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ఛైర్మన్ గోవిందయ్య

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పాఠశాలల విలీనం వద్దని సంస్కరణల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరచడం ఎంతవరకు సబబని విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ఛైర్మన్ గోవిందయ్య పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నగరంలోని స్థానిక ఎన్జీవో వసతి భవనంలో రాష్ట్ర విద్యా పరిరక్షణా కమిటీ సూచన మేరకు జిల్లా చైర్మన్ గోవిందయ్య ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీటీఎఫ్ 1938,, ఎస్ టి యు, యుటిఎఫ్, ఏ పి టి ఎఫ్ 257, రూట, హెచ్ఎంస్, సి ఓ ఎం సి సి, ఎన్జీవో సంఘం, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గోవిందయ్య మాట్లాడుతూ విలీనాల పేరుతో ఆదర్శ పాఠశాలల ఏర్పాటు వలన ప్రాథమిక విద్య గ్రామ స్థాయిలో విద్య అందుబాటు లేకుండా పోతోందని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రనాయకులు చంగల్ రాయమందిడి, నాధముని, గంటా మోహన్, నరోత్తమరెడ్డి ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాఘవులు రఘు,జిలాని, చిట్టిబాబు, షమీర్, బాషా వరదరాజులు నాయుడు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో ఏపీ మంత్రులు

## – స్వాగతం పలికిన ఎమ్మెల్యే బొజ్జల
## – భక్తుల సౌకర్యార్థం సిఆర్ఓ కార్యాలయం ప్రారంభం
## భోజనశాలలో భక్తులకు మంత్రులు అన్నం వడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారిని తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆం.ప్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి దర్శించుకున్నారు. మంత్రులకు ఆలయ మర్యాదలతో అర్చకులు, ఆలయ కార్య నిర్వహణాధికారి మంత్రులకు స్వాగతం పలికారు. స్వామి. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారికి దత్తాత్రేయ స్వామి వద్ద వేద పండితులు ఆశీర్వచనం పలుకగా ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈఓ శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉచిత అన్నదాన భోజనశాలలో భక్తులకు మంత్రులు అన్నం వడ్డించారు. మహాశివరాత్రి పర్వదినం ఏర్పాట్లపై పలు శాఖలు అధికారులతో సమన్వయ సమావేశంలో తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, దేవాదాయ



ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధికారులకు దిశనిద్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, ఈఓ బాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నూతన సిఆర్ఓ, పిఆర్ఓ భవనంను తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శ్రీకాళహస్తి దేవాలయం ఈఓ బాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయండి: కమిషనర్ మౌర్య

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్: తిరుపతి నగరంలో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపుని చ్చారు. తుడా కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన సిటీ లెవెల్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), దీనదయాళ్ జాతీయ పట్టణ జీవనోపాధుల సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జీవనోపాధుల కల్పనకు సంబంధించిన అన్ని శాఖలు, పరిశ్రమలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘ సభ్యులతో సిటీ లైవిలిహుడ్ టాస్క్-ఫోర్సు (LTF) కమిటీని ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ కమిటీ ఆధ్వరంలో రాబోయే



ఐదు సంవత్సరాలకు పట్టణంలోని నిస్సహాయులు, పేదలు అందరికీ సుస్థిర జీవనోపాధులు కల్పించే అవకాశాలు, అవసరమైన సమన్వ యము, అవసరమైన కార్యక్రమాలతో సిటీ లైవిలిహుడ్ యాక్షన్ ప్లాన్ రూపొందించ బడుతుందని అన్నారు. ni-msme భాగస్వామ్యంతో లైన్-డిపార్టుమెంటు సిబ్బందికి, CLTF కమిటీ సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. తద్వారా ఉద్యోగ అవకాశాల విస్తరణ, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలను పెంపొందించేందుకు వీలుంటుందని అన్నారు. ఈ విధంగా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రతి మునిసిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళా సంఘాలు అందరూ సహకరించాలని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పట్టణ పేదరికాన్ని తగ్గించేందుకు పెద్దఎత్తున ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇది నగరాల్లో స్థిరమైన అభివృద్ధికి మార్గం వేస్తుందని, మెరుగైన జీవనోపాధిని అందించేందుకు దోహదపడుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర, ni-msme నుండి రాజేంద్ర ప్రసాద్, సి.ఎం.ఎం. యస్.కృష్ణవేణి, యస్.సోమ కుమార్, కమిటిమెంబెర్స్ లేబర్ ఆఫీసర్, జి.యం.ఇండస్ట్రీస్, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, మార్కెటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేటు ఏర్పాటు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం పి కొత్తకోట గ్రామపంచాయతీ పరిది లో ఉన్న పి.కొత్తకోట హైస్కూల్ నీ పట్టించుకునేది ఎవరు అని నేటి దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రికలో 2024 డిసెంబర్ 18వ తేదీ బుధవారం " కొత్తకోట హైస్కూల్ ని పట్టించుకునేది ఎవరు " అనే శీర్షిక వెలువడింది పి కొత్తకోట హైస్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థులు 1990- 1991 స్పందించి హై స్కూల్ గేట్లు 250000 రూపాయల వ్యాయంతో నూతనంగా హై స్కూల్ మహా ద్వారం గేట్లు ఏర్పాటు చేశారు దీనితో పాఠశాలలోని ఉపాధ్యాయులు, ఉపా ధ్యాయునిలూ,విద్యార్థిని, విద్యార్థులు, స్థానికలు పూర్వ విద్యార్థులను అభినందించారు.




# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శనివారం ఉదయం చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లి, మిట్టా హరిజనవాడలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, టీడీపీ నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# డిప్యూటీ మేయర్ ఎన్నికలపై అధికారులకు జేసీ దిశా నిర్దేశం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా నందు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డిప్యూటీ మేయర్ ఎన్నిక కార్యక్రమ ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి 3వ తేదీన పకడ్బందీగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను జెసి సదరు ఎన్నికల నిర్వహణ ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరం నందు సంబంధిత అధికారులతో డిప్యూటీ మేయర్ ప్రత్యేక సమావేశ ఏర్పాట్లపై జేసీ ప్రిసైడింగ్ అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాల్ నందు సీటింగ్ ఏర్పాట్లు, మీడియా ఏర్పాట్లు, రో ఆఫీసర్ల ఏర్పాటు బ్యారికేడింగ్ తదితర అంశాలు నిబంధనల మేరకు ఉండాలని, అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి వీడియో రికార్డింగ్ ఉండాలని సూచించారు. సంబంధిత పార్టీ ప్రతినిధులు విప్ జారీ ప్రతులను సంయుక్త కలెక్టర్ కి ఫిబ్రవరి రెండవ తేదీ ఆదివారం(నేడు) ఉదయం 9 గం. నుండి 11 గంటల లోపు అందజేయాల్సి ఉంటుందని, కలెక్టరేట్ నందు జేసీ చాంబర్ నందు వారు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి మూడో తేదీ ప్రత్యేక సమావేశం 11 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత కౌన్సిలర్లు మరియు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11 గం.ల కంటే ముందుగా సెనేట్ హాల్ నందు హాజరు కావాలని, సెల్ ఫోన్లు అనుమతి లేదని, రిలేటివ్స్ కు అనుమతి లేదని, ఐడి కార్డు తప్పనిసరిగా తీసుకుని రావలసి ఉంటుందని ఎన్నికల నిర్వహణ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, తహసీల్దార్ భాగ్యలక్ష్మి , సెక్రటరీ రాధిక, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పరీక్షా సమాగ్రి వితరణ

**కుప్పం, మేజర్ న్యూస్:** కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కుప్పం మండలంలోని పరమసముద్రం వద్ద గల కేజీబీవీలో శనివారం పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ డా.ఎం. పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ మెలగాలి అని అన్నారు. అదే విధంగా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే 75 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి చైర్మన్ గారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సౌత్ ఇండియా ఇంచార్జి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా ఇంచార్జి హరీష్, ఇమ్రాన్, ప్రిన్సిపాల్ విజయ శ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## 3డి పెయింటింగ్ చాలా బాగుంది : బ్రహ్మానందం



**కుప్పం, మేజర్‌న్యూస్:** పద్మశ్రీ బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా కుప్పం కళాకారుడు పూరి ఆర్ట్స్ పురుషోత్తం వేసిన త్రీడీ పెయింటింగ్ చాలా బాగుందని బ్రహ్మానందం అభినందించారు. బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా పురుషోత్తం రంగోలి ఆర్ట్స్ ఆయన చిత్రపటాన్ని వేయడంతోపాటు 3%ణ% ఆర్ట్‌తో వేసిన చిత్రపటాన్ని హైదరాబాదులో బ్రహ్మానందంకు అందజేశారు. 3డి ఆర్ట్ చిత్రపటం ఎంతో బాగుందంటూ బ్రహ్మానందం పూరి ఆర్ట్స్ పురుషోత్తమును అభినందించారు.

## కూలిపోయిన ఓహెచ్‌ఆర్ ట్యాంకు

కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్కే వి పేట పంచాయతీ పరిధిలో ఉన్న అరుంధతి వాడ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి త్రాగునీటి ట్యాంకు కూలిపోయింది. ఈ సమాచారాన్ని ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చంగల్ రాయులు ఎంపీడీవో చంద్రమౌళి దృష్టికి తీసుకోవడంతో ఎంపీడీవో కార్యదర్శి కూలిపోయిన తాగునీటి ట్యాంకు పరిశీలించారు. రాత్రి సమయంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సంబంధిత అధికారులు పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమాచారాన్ని అందించిన పార్టీ నాయకులకు అభినందించారు.

## వైసీపీ నేతల కుటుంబీకులకు హర్షిత్ రెడ్డి పరామర్శ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన వైసీపీ నేత మోహన్ తండ్రి ఆనందయ్య మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శించారు. శనివారం వారి ఇంటి వద్దకు చేరుకుని ఆనందయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోహన్ కు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆ తర్వాత శానంబట్ల గ్రామానికి చెందిన దివంగత వైసీపీ నేత మణిరెడ్డి తల్లి శాంతమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో వైసీపీ నేతలు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, శంకర్ యాదవ్, మాదవరెడ్డి, కోటీశ్వరరెడ్డి, మస్తాన్, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక నేతలు వున్నారు.



## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న టిడిపి నాయకులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలో శనివారం టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసివృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి మంగళం పంచాయతీలో కార్యకర్తలు నాయకులు పంచాయతీ సిబ్బందితో కలిసిఉదయం ఐదు గంటల నుండిపెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు అలాగే భీమ గాని పల్లి పంచాయతీ బాలాజీ కాలనీ నందు టిడిపి నాయకుడుపుంగనూరు నియోజకవర్గం వడ్డెర సంఘ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాంపల్లి కృష్ణ సెక్రటరీ నాగభూషణం విఆర్ఓ గంగాధర్ ఉదయం నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మైనార్టీ నాయకుడు సుహేల్ బాషా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ బాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ మైనార్టీ సమస్యల గురించి వివరించడం జరిగిందన్నారు.



# హథిరాంజీ మఠంలో దొంగలు పడ్డారు..

## -కబ్జాకు గురైన మఠం భూములను స్వాధీనం చేసుకోవాలి : కిరణ్ రాయల్

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి హథిరాంజీ మఠంలో దొంగలు పడ్డారని మఠానికి చెందిన వందలాది ఎకరాలు కబ్జా చేస్తున్నారని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ..గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆ పార్టీకి చెందిన చోటా మోటా నాయకులు 300 ఎకరాల వరకు మఠం భూములను కబ్జా చేశారని, అలాంటి వారికి సహకరించిన ఉద్యోగులు నేటికీ కొనసాగడం బాధాకరమన్నారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తాము తీసుకెళ్తామని అన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన శ్రీవారి భక్తులు మఠానికి విరాళంగా ఇచ్చిన భూములను వైసీపీ నేతలకు తొత్తులుగా మారి కబ్జాకు సహకరించిన ఆ ఉద్యోగులను తక్షణం బదిలీ చేయాలి లేదంటే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీలో ఉన్నాం కదా అనే అహంకారంతో విచ్చలవిడిగా మఠం భూములను స్వాహా చేశారు. ఆ భూములు ఉండి ఉంటే కాలేజీలకు, విద్యాసంస్థలకు ఉపయోగపడేవి అన్నారు. కబ్జాకు గురైన భూములు వెనక్కి వచ్చేవరకు జనసేన పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. మఠం భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ని కలిసి పూర్తి నివేదికను అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## పెన్షన్ లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కోసమే ఇండ్ల వద్దకే పెన్షన్ల పంపిణీ

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి**
**- 32 వ డివిజన్ టీడిపి నాయకురాలు హేమావతి**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** పెన్షన్ దారుల కళ్ళల్లో అమితానందాన్ని చూడడం కోసమే కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారని ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. శనివారం 32 వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ అందిపుచ్చుకున్న చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డు కార్యదర్శులు కిషోర్, మోహన్, షాహినూర్, హారిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## 42 మోటారు సైకిళ్ళు సీజ్-డిఎస్‌పి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఎటువంటి రికార్డులు లేని 42 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు నగరి డిఎస్పి మహమ్మద్ అజీజ్ శనివారం తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప సారధ్యంలో శనివారం వెదురుకుప్పం మండలం నక్కలాంపల్లిలో కార్డాన్ సెర్చ్ నిర్వహించామని, ఇందులో భాగంగా రికార్డులు లేని 42 మోటార్ సైకిళ్ళు ను గుర్తించి స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నక్కలాంపల్లి అడవి ప్రాంతంలో నాటు సారా కాస్తున్నారన్న సమాచారం తమ వద్ద ఉందని, ఇటువంటి విధానాలకు స్వస్తి పలకాలని డిఎస్పి తెలిపారు. నాటు సారా తాగడం వలన కలిగే అనారోగ్య సమస్యలు గురించి, గతంలో నాటు సారా కాసే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇస్తూ ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. కార్డాన్ సెర్చ్ ఆపరేషన్‌లో కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప, కార్వేటి నగరం ఎస్సై రాజ్ కుమార్, ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్, వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.





## పంచాయతీ కార్యదర్శి వర్సెస్ వైసిపి నాయకులుగా మండల సర్వసభ్య సమావేశం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఎంపీడీవో విష్ణు చిరంజీవి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపిపి అత్తూరు హరిప్రసాద్ రెడ్డి, జెడ్పిటిసి సంధ్యారాణి, డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ, హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మండల పరిధిలో పంచాయతీ పరిధిలో జరిగే అభివృద్ధి పనులు సంబంధించి ప్రజా ప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు.



**వైసిపి నాయకులు కార్యదర్శు మధ్య వాగ్వాదం:** సర్వసభ్య సమావేశంలో కరకంబాడి గ్రామపంచాయతీ కార్యదర్శి మండల వైఎస్ఆర్సిపి నాయకులు మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నగేష్, తూకివాకం పంచాయతీ సర్పంచ్, శేఖర్ రెడ్డి, ఎంపిటీసీ ఆనందరావు, పలువురు మండల అధికారులు ఎంపిటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్ జన్మదిన వేడుకలు

చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్: టీడీపీ జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్ 51వ జన్మదిన వేడుకలను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీఆర్ రాజన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయచంద్రనాయుడు, చిత్తూరు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శశిక ర్ బాబు, రఘు, చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కుమార్, చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, ప్రకాష్ నాయుడు, సురేష్, గోవిందరాజులు, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో 95% పింఛన్ పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 95% పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటలోపు దాదాపు 95 శాతం పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన బిజెపి నాయకులు కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## కెడిసిలో ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు -ఖేలో కెడిసీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాల వార్షిక క్రీడోత్సవాలు ఖేలో– కెడిసీ కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజు, విశిష్ట అతిథులుగా కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజ్ లు విచ్చేశారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పెరేడ్, పిరమిడ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన.. కేడిసి ఖ్యాతిని చాటిచెప్పిన విద్యార్థులు క్రిడాజ్యోతి ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ విద్యా,ఉద్యోగ రంగంలో క్రీడాకారులకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని వైస్ చైర్మన్ సాగర్ రాజు పిలుపునిచ్చారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్రీడలలో రాణించి జోనల్ లెవల్ కు ఎంపికైన విద్యార్థులను చైర్మన్ బీ.సీ నాగరాజు అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ డి సుధారాణి, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ మరియు అధ్యాపక బంధాన్ని చైర్ పర్సన్ శాంతా నాగరాజు అభినందించారు.

## ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**శాంతిపురం మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలోలి అంగరంగ వైభవంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ శివ కుప్పం లైన్స్ క్లబ్ నెంబర్ కుప్పం మాట్లాడుతూ విద్యార్థులు విద్యను రోజువారి కార్యక్రమాలతో పాటు చక్కగా నేర్చుకొని, విద్యతో పాటు లివిలువలు, బాధ్యతలులి తెలుసుకొని నడుచుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి లిదేశానికి ఒక శాస్త్రవేత్తలి లాగా తయారవ్వాలని ఆకాంక్షించారు. .ప్రిన్సిపల్ లిశ్రీ ఆజాద్ హుస్సేన్ మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీ పార్థీవులు లి మాట్లాడుతూ జీవితంలో లిప్రతి ఒక్క విద్యార్థి తమ లక్ష్యం కోసం చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిలి, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులకు తమ ఉపన్యాసం ద్వారా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా లిసరస్వతీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది, తొమ్మిదవ తరగతి ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, షమీం, అక్షిత, నారాయణరెడ్డి, ప్రతాప్‌లి విద్యాలయ సిబ్బంది, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఉపాధి హామీ పథకం పనుల తనిఖీ చేసిన ఏపీడీ



**పెనుమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మోపిరెడ్డి పల్లి గ్రామంలో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, కుంట పను లను శనివారం ఉపాధి హామీ సహాయ పథక సంచా లకులు సుబ్రహ్మణ్యం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారుల మాట్లాడి, వారికి రోజుకు రూ. 290 వేతనం అందుతున్నదని అడిగి తెలుసుకున్నారు. అదనంగా, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రతి గ్రామంలో పనులు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర సహాయకులను ఆదేశించారు.అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో ఫారం పండ్లు, పండ్ల తోటల్లో రింగ్ ట్రెంచ్, సరిహద్దు కందకాలు, నీటి నిల్వ, నీటి సంరక్షణ పనులు చేయాలని సూచించారు. మండలంలో 85 పశువుల షెడ్లు మంజూరు చేయబడినట్లు తెలిపారు. ఈ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ప్రోగ్రాం అధికారి గుణశేఖర్ , సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**తోట్టంబేడు మేజర్‌న్యూస్ :** శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతినెల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం కొనతనేరి, ఇలగనూరు పంచాయతీ లలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులతో పాటు పాల్గొన్నారు.

## కారుని ఢీకొన్న బొలెరో వాహనం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సుగాల మెట్టు సమీపంలో శుక్రవారం రాత్రి బొలెరో వాహనం కారుని ఢీకొనినలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పట్టణానికి చెందిన సంజీవ్(30) దీపిక(27) ఎల్ విన్(2) రాజమ్మ(65) కారులోసొంత పనుల నిమిత్తం మదనపల్లికి వెళ్లి పుంగునూరుకు తిరిగి వస్తుండగా సుఖాల మిట్ట ప్రాంతంలో కర్ణాటక కు చెందిన బొలెరో వాహనం ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి వారిని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరంమెరుగైన వైద్యం కోసం మదనపల్లి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పోలీస్‌స్టేషన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** 2024 సాధారణ ఎన్నికల అనంతరం తనపై నమోదుచేసిన అక్రమ కేసుకు సంబంధించి శనివారం పలమనేరు పోలీస్ స్టేషన్ కు హాజరైన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ తదనంతరం తనను కలుసుకోవడానికి అక్కడికి చేరుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, అభిమానులు, కార్యకర్తలను కలుసుకొని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని అక్రమ కేసులకి తాను భయపడే ప్రసక్తే లేదని, జైలుకు పంపినా ప్రజల పక్షాన కొట్లాడుతూనే ఉంటానని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని వదిలి పెట్టేదే లేదని...ఎవరూ అధైర్య పడనవసరంలేదని అందరికి అండగా ఉంటానని, రాబోయేది వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమమే అని నియోజకవర్గ నాయకులకి వెంకటేగౌడ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కృష్ణమూర్తి,చెంగారెడ్డి, హేమంత్ యాదవ్, ఫయాజ్, ముజ్జు, చలపతి రెడ్డి, ప్రహల్లాద, ఎర్రబల్లి శ్రీనివాసులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టింది..ప్రజా వ్యతిరేక బడ్జెట్

**– సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కం దారపు మురళి వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక,రైతాంగ, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు.మోడీ ప్రభుత్వ సంస్కరణల కారణంగా దేశం అధోగతి పాలయిందని కార్పొరేట్ అనుకూల నిర్ణయాలతో ఆర్థికంగా చిన్నా భిన్నం అయిందని అనుభవం చెబుతున్నా కేంద్రమంత్రి సంస్కరణలు కొనసాగిస్తామని సంస్కరణల అమలుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచే చర్యల్ని మోడీ ప్రభుత్వం కొనసాగిస్తూనే ఉందని మూడవ దఫా అధికారంలోకి వచ్చినా మార్పు లేదని ఇన్సూరెన్స్ రంగంలో నూరు శాతం విదేశీ పెట్టుబడుల ఆహ్వానమే దీనికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికే బిఎస్ఎన్ఎల్, పోస్టల్,బ్యాంకింగ్ రంగాలలో సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ రంగం కునారిల్లిపోయిందని గుర్తు చేశారు.రానున్న రోజుల్లో ఇన్సూరెన్స్ రంగం కూడా అంతర్ధానం కానున్నదా? అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కారణంగా ఆంధ్ర రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని ఏ నిర్దిష్ట హామీ బడ్జెట్ లో లేకపోవడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం గురించి గానీ,రాజధాని అమరావతి, మెట్రో రైలు,ప్రత్యేక ప్రోత్సాహకాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలు ఏమాత్రం ప్రస్తావన చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. దేశంలోని కార్మిక వర్గం కనీస వేతనం 26 వేలకై ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా,ఈ బడ్జెట్ లో ప్రస్తావన లేకపోవడం అన్యాయం అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా లేబర్ కోడ్‌ల అమలును నిరసిస్తూ,ఈనెల 5వ తేదీన తిరుపతి జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు కందారపు మురళి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకం, పూజలు అత్యంత వైభవంగా జరి గాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజ నేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**సూళ్లూరుపేటరూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోకుల క్రిష్ణ ఇంజినీరింగ్ కాలేజిలో సూళ్లూరుపేట సర్కిల్ ఇన్సపెక్టర్ మురళి కృష్ణ, ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅథిగా డిఎస్పీ చెంచుబాబు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు హెల్మెట్ ధరించి జాగ్రత్తగా నడపాలన్నారు. మద్యం తాగరాదన్నారు. మీ కుటుంబంలో అదే విధంగా మీ చుట్టు పక్కల వారికి మీ ద్వార అవగాహన కర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ. అనిల్, సూళ్లూరుపేట ఎస్ఐ. బ్రహ్మ నాయుడు, గోకులక్రిష్ణ కాలేజి ప్రిన్సిపాల్ బాస్కర్, ఉపాద్యాయలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా సోషల్ మీడియా నియోజకవర్గఅధ్యక్షులుగా రెడ్డిరాజ



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** పుంగనూరు వైకాపా సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా రెడ్డిరాజ ని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. రొంపిచెర్ల మండలం, చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీ, అంకాలవారి పల్లికి చెందిన రెడ్డిరాజ సోషియల్ మీడియా ద్వారా గత ప్రభుత్వంలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించడంలో విశేష కృషి చేశారు. దీంతో సోషియల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడుగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సోషియల్ మీడియా విభాగానికి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శనివారం మండలంలోని గాజులమండ్యం పంచాయతీ పరిధిలో బాలాజీ కాలనీ జీవా గ్రామంలో తెల్లవారుజామున నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను గ్రామ సచివాల సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ శ్రీ రాజ్ పింఛన్ పంపిణీ చేశారు. మరియమ్మ లబ్ధిదారు పింఛన్ అనారోగ్యంతో హాస్పిటల్లో ఉండడంతో గత నెల పింఛన్ తీసుకోకపోవ డంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డిసెంబర్ జనవరి రెండు నెలలు కలిపి రూ. 8వేలు పెన్షన్ అందజేశారు.

## విద్యుత్ తీగల చోరీ ముఠా అరెస్ట్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రోస నూరు, సిఎన్ పేట గ్రామ పొలాల్లోని విద్యుత్ తీగలు, సామాగ్రి చోరికి పాల్పడుతున్న నలుగురు నిందుతులను, వాటిని కొనుగోలు చేసుకుంటున్న ఇద్దరు నిందుతులను అరెస్ట్ చేసినట్టు నాయుడుపేట రూరల్ సీఐ సంఘమేశ్వర్ రావు తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.పెళ్లకూరు మండల పరిధిలోనే కాకుండా దొరవారిసత్రం,నాయుడుపేట, ఓజిలి, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని సుమారు 26 ట్రాన్స్ఫార్మర్ లు పగలకొట్టి దొంగతనం చేసారని తెలిపారు.వీరిపైన 11 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. దొంగ సొత్తు అని తెలిసి కొనుగోలు చేసిన వారి దగ్గర నుండి 225 కేజీల సుమారు 2 లక్షల 97 వేలు విలువ గల రాగి వైర్ ను, ముద్దాయిలు దొంగతనానికి ఉపయోగించిన 10 లక్షల రూపాయల విలువ చేసే 2 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసును చేసించిన ఎస్సై నాగరాజుకు వారి సిబ్బందికి సీఐ సంఘమేశ్వర్ రావు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పలమనేరు పరిరక్షణ సమితి వార్షికోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో గత 7 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజాభిమానం పొందిన పలమనేరు పరిరక్షణ సమితి 8వ వార్షికోత్సవం ఆదివారం ఉదయం 10 గంటలకు పలమనేరు,మిట్టపైన ఎన్జీఓ హోమ్ నందు నిర్వహించ నున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కె.సుబ్రమణ్యం పిళ్ళై, టి.ఎల్. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధరంగాలలో ఉత్తమ సేవలందిస్తున్న పలువురు ప్రముఖులకు ఉత్తమ సేవా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, ప్రముఖ సంఘ సేవకులు శ్రీపురం సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)



పాటు అదనంగా పోలీసులకు విధులు నిర్వహించడం జరుగుతుందని, పోలీసులతో పాటు ఐడి పార్టీ భక్తులకు అందుబాటులో ఉంటారని ప్రభుత్వాలు పోలీస్ సేవలు అందించడం కోసం ప్రత్యేక సెల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. కంట్రోల్ పాయింట్ ద్వారా భక్తులు రాకపోకలు లోపల క్యూలైన్‌ను ప్రత్యక్ష ప్రసారం ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. బాల్యవివాహాలు జరగకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఆశావర్కర్లు. వీఆర్వోలు, సమన్వయంతో ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని, దేవదేవుని పెళ్లి రోజున అన్ని సర్కిల్ వద్ద అధికారులు విధులునిర్వహిస్తారని వివాహం చేసుకునే జంటలు అర్హత సర్టిఫికెట్లు తహసీల్దార్ వద్దకు వివాహం చేసు కొని వారు సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ శాఖలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మధ్య తరగతికి బడ్జెట్ ఆశాజనం

## ఆడిటర్ కోట సునీల్‌కుమార్



**గూడూరు, మేజర్‌న్యూస్:**

పేదలు, మధ్యతరగతి వర్గాలు, రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యం ఇస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని ప్రముఖ ఆడిటర్ కోట సునీల్‌కుమార్ పేర్కొన్నారు. 2025 ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఎనిమిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో పేదలు, మధ్యతరగతి వర్గాలు, రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ముఖ్యంగా, వేతనజీవులకు ఆదాయపు పన్ను మినహాయింపులు కల్పించారు. రూ.12లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు ఉంది. రూ.12లక్షలకు మించిన ఆదాయంపై శ్లాబులవారీగా పన్ను విధిస్తారు. రూ.20 లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25% పన్ను, రూ.24 లక్షల ఆదాయం దాటిన వారికి 30% పన్ను విధిస్తారు. వ్యవసాయ రంగంలో, ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా వెనుకబడిన వంద జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించనున్నారు.

గోడౌన్లు, నీటి పారుదల, రుణాల సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి కోసం ఆరు సంవత్సరాల ప్రణాళికను ప్రకటించారు. కంది, మినుములు, మసూర్ పప్పు కొనుగోలు చేయనున్నారు. ఎంఎస్‌ఎంఇలకు కూడా బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చారు. స్టార్టప్‌ల కోసం రూ.20కోట్ల వరకు, ఎంఎస్‌ఎంఇలకు రూ.10కోట్ల వరకు రుణాలు అందించనున్నారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగాలకు చేయూతనిస్తున్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళికను రూపొందిస్తున్నారు. పట్టణాభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నారు. అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళికను ప్రకటించారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ప్రారంభిస్తున్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. మహిళలు, యువత కోసం, ఐఐటి, ఐఐఎస్‌సి వంటి సంస్థల్లో కొత్తగా 10,000 ఫెలోషిప్‌లను అందించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు, అన్ని ప్రభుత్వ హైస్కూల్స్‌కు బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించనున్నారు.

### జీఎస్టీ చట్టంలో ప్రతిపాదిత మార్పులు

**1. నిర్వచనలలో సవరణలు:–** ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ (ISD): ఇంటర్‌స్టేట్ రివర్స్ ఛార్జ్ మెకానిజం (RCM) లావాదేవీలను ISD పరిధిలో స్పష్టంగా చేర్చడం కోసం సెక్షన్ 2(61)లో సవరణ చేయబడింది.

**లోకల్ అథారిటీ నిర్వచనం:–** సెక్షన్ 2(69)లో లోకల్ ఫండ్, మునిసిపల్ ఫండ్ పదాలకు నిర్వచనాలను చేర్చడం ద్వారా స్పష్టతను కల్పించారు.

**2. వోచర్లకు సంబంధించిన సెక్షన్ల తొలగింపు:–**

సెక్షన్ 12(4), 13(4)లను తొలగించడం ద్వారా వోచర్ల సమయాన్ని నిర్దేశించే నిబంధనలను రద్దు చేశారు.

**3. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ITC) పరిమితులు:–**

సెక్షన్ 17(5)లో "ప్లాంట్ లేదా మెషినరీ" పదాన్ని "ప్లాంట్ మరియు మెషినరీ"గా మార్చడం ద్వారా స్పష్టతను కల్పించారు.

**4. ట్రాక్ అండ్ ట్రేస్ మెకానిజం ప్రవేశపెట్టడం:–**

సెక్షన్ 148A ద్వారా నిర్దిష్ట వస్తువుల కోసం ట్రాక్ అండ్ ట్రేస్ మెకానిజాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం అధికారాన్ని పొందింది.

**5. పెనాల్టీ సెక్షన్లలో మార్పులు:–** సెక్షన్ 122Bను చేర్చడం ద్వారా ట్రాక్ అండ్ ట్రేస్ మెకానిజం ఉల్లంఘనలకు పెనాల్టీలు విధించారు.

**6. అపీల్స్‌కు సంబంధించిన మార్పులు:–** సెక్షన్ 107(6)లో సవరణ చేయడం ద్వారా పెనాల్టీకి సంబంధించిన కేసుల్లో అపీల్స్ దాఖలు చేసేటప్పుడు ప్రీ–డిపాజిట్ మొత్తాన్ని 25% నుండి 10%కు తగ్గించారు. మొత్తం మీద, ఈ బడ్జెట్

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**

మండలంలోని ఉరందూరు గ్రామం, హరిజనవాడలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పలువురు లబ్ధిదారులకు ఇంటి వద్దనే పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంఛార్జి మంత్రి రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి. మంత్రుల వెంట ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తదితర సంబంధిత అధికారులు ఉన్నారు. ఊరందురు గ్రామంలో అడుగడుగునా మంత్రులకు, ఎంఎల్‌ఏకి నీరాజనం పలికారు. ప్రజలను ఆప్యాయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ లబ్ధిదారులను పలకరిస్తు పెన్షన్లను మంత్రులు, ఎంఎల్‌ఏ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలువురు పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు.



# తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో శనివారం టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పరకామణి భవనాన్ని పరిశీలించిన ఆయన నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సిసి టివి నిఘా,భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బూందీపోటుకు చేరుకున్న చైర్మన్ బూందీ తయారీ, నెయ్యి టిన్‌లు, పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోటు సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో పరిశుభ్రంగా భక్తిభావంతో ఉండాలని సూచించారు. పోటులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి పలువురు భక్తులతో మాట్లాడారు. లడ్డూ బరువును లడ్డూ కేంద్రంలో తూకం వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా లడ్డూ కేంద్రంలో భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకుని ఆలయంలోని లడ్డూ పోటును పరిశీలించారు. అక్కడ లడ్డూ తయారు చేసే విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గంటావూరు నందు దాము నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ హాజరైనారు. మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు వారి కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. వారుఎల్లప్పుడూ శాంతి సౌభాగ్యాలతో కలిగి ఉండాలని ఆయన ఆశీర్వదించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు బాలాజీ కుటుంబ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే వెంటా కౌన్సిలర్ మురళీకృష్ణ, మాజీ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, నరేష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరతలేదు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లాలోని రైతులకు యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. శనివారం వెదురుకుప్పం మండలం పచ్చికాపలంలోని మన గ్రోమోర్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా యూరియా, డి ఏ పి, ఎం ఓ పి, ఇతర కాంప్లెక్స్ రైతులకు పంపిణీ చేసే విధానమును పరిశీలించి సూచనలు ఇచ్చారు. రైతులకు అవసరమైనటువంటి ఎరువులను ఎప్పటికప్పుడు సరఫరా చేయడానికి ఎ టువంటి ఇబ్బందులు లేవని రైతులకు వివరించారు. జిల్లాలోని బార్డర్ నందు ఉన్న మండ లాల నుండి పక్క జిల్లాలకు ఎరువులు సరఫరా వెళ్లకుండా చూసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం వ్యవసాయ అధికారి వనిత, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నమోదు చేసుకున్న 30 రోజుల్లోనే వితంతు పింఛను మంజూరు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కుప్పం గ్రామపంచాయతీ చెందిన దామోదరం అనే పింఛన్ దారుడు 2024 డిసెంబర్ 20 వ తేదీ అనారోగ్య రీత్యా మరణించారు. సతీమణి జయమ్మ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆదేశాల మేరకు 2025 జనవరిలో వితంతు పింఛన్ అప్లై చేసి ఫిబ్రవరి 1వ తేదీకి పింఛన్ ఇవ్వడం జరిగింది. జయమ్మ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు, ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి నిబద్ధతతో కూడిన,నిజాయతీ అయిన ప్రజారంజక పరిపాలన అందిస్తున్నారు,గత ప్రభుత్వంలో ప్రజలకు ఒక పింఛన్ మంజూరు చేయాలంటే 6నెలలు లేదా సంవత్సరం లేదా అదికూడా లేదు.అన్నింట్లో అవినీతి అవకతవకలే అందుకే ప్రజలు జగన్ రెడ్డికి ఝలక్ ఇచ్చారు.కొత్త పింఛన్ అందజేత కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు శోభన్ బాబు, టీడీపీ పాదిరికుప్పం పంచాయతీ అధ్యక్షులు శేషాద్రి, టీడీపీ బూత్ కన్వీనర్ గంగయ్య సచివాలయం అధికారులు,గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయం వద్ద తెనాలి వాస్తవులు రావి హర్ష ఆదిత్య కృష్ణ మరియు హరిహరన్ నాగార్జున వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాజేంద్రయ్య అనారోగ్యంతో మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం అమ్మ పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న రాచపాలెం గ్రామం చెందిన తెలుగు దేశం సీనియర్ నాయకుడు రాజేంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి కృష్ణాపురం ప్రాజెక్ట్ చైర్మన్ మునికృష్ణయ్య, (అన్నామలై) బీగాలా రమేష్, సురేష్ రాజు, చిన్నబ్బరాజు, సుబ్రహ్మణ్యం, గిరిదర్ రాజు, తదితరులు నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారు అన్నారు. ఇతను మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు.

## తల్వాయిపాడులో పింఛన్ పంపిణీ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తల్వాయి పాడు గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతి పంచాయతి నందు సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు.పింఛన్ దారులకు పింఛన్ నగదును పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్దలయ్య నాయుడు, మురళి నాయుడు, కిలారి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల నూతన సంఘం లోగోను ఆవిష్కరించిన మంత్రి, జిల్లా కలెక్టర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి కేంద్రంగా నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం యొక్క లోగో ను శనివారం జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ లు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమంతో పాటు, ఉద్యోగులు ప్రత్యక్ష సామాజిక సేవా చేయాలనే లక్ష్యంతో ఏర్పడ్డ ఈ సంఘంనకు వారు శుభాకాంక్షలు తెలిపారు, అలాగే, సాధ్యమైన పనుల్లో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తో పాటు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంఘం కార్యవర్గంలో అధ్యక్షుడు ఎమ్. అన్వర్ బాషా రెవిన్యూ డిపార్ట్మెంట్, ఉపాధ్యక్షుడు పి. స్వామినాథన్ రెవిన్యూ డిపార్ట్మెంట్, ప్రధాన కార్యదర్శి బి. కిరణ్ కుమార్ రెవిన్యూ డిపార్ట్మెంట్, సంయుక్త కార్యదర్శి బి. గోవర్ధన్ యాదవ్ ప్రణాళిక డిపార్ట్మెంట్, కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.కే. ప్రేమ్ కుమార్ రెవిన్యూ డిపార్ట్మెంట్, కోశాధికారి ఎమ్. మోహన్ బాబు రెవిన్యూ డిపార్ట్మెంట్, కార్యవర్గ సభ్యులు ఎమ్. అమృత రెవిన్యూ డిపార్ట్మెంట్, ఎన్. వంశీ కృష్ణ రెవిన్యూ డిపార్ట్మెంట్, కే. సుధీర్ కుమార్ పి. ఆర్ డిపార్ట్మెంట్, ఎన్. పవన మూర్తి పి. ఆర్ డిపార్ట్మెంట్, చల్లా మోహన్ రెడ్డి హెల్త్ డిపార్ట్మెంట్ లు ఉన్నారు.అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగుల ఈ సంఘం లో సభ్యత్వం పొందవచ్చని, తమ సభ్యులు శాఖాపరమైన సమస్యలు సంబంధిత పైఅధికారుల ద్వారా పరిష్కరించడం అదేవిధంగా సామాజిక సేవ చేయడం తమ లక్ష్యం అని సంఘం సభ్యులు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై కోలా ఆనంద్ హర్షం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేటాయింపులుపై కోలా ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో 3.0 ప్రభుత్వంలో రెండవసారి ప్రజారంజకమైన వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఇది మంత్రి ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్ అని చెప్పారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు అభ్యున్నతి, అభివృద్ధే ధ్యేయంగా ఈ బడ్జెట్ నిదర్శనం. దేశంలో మహిళలు, రైతులు, యువకులు, పేదలు అనే నాలుగు వర్గాలు ఆర్థికాభివృద్దే లక్ష్యంగా రూపొందించి, నరేంద్ర మోదీ నేతృత్వంలో 2047కి ప్రపంచంలో అతిపెద్ద దేశంగా అవతరించే భారత్ గా నిర్మించే బడ్జెట్ గా ఉందని కోలా ఆనంద్ అభివర్ణించారు. ఈ బడ్జెట్ ఎన్డీఏ కూటమితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుగా బడ్జెట్ ఉందని అన్నారు. పోలవరం నిర్మాణం కోసం, రాజధాని నగరం అమరావతి, రైల్వేలు, జాతీయ రహదారులు, విశాఖ స్టీల్ ప్లాంట్, ఎయిర్పోర్ట్లు పునరుద్దరణ మొదలైన అంశాలు దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశాజనకమైన బడ్జెట్ గా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు మంచిది కాదని అన్నారు. ప్రజా జనకమైన బడ్జెట్ ను రూపొందించిన నరేంద్రమోదీకీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందలు ధన్యవాదాలు తెలిపారు.

## ఫీజు పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విద్యార్థి విభాగం నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ “ఫీజుపోరు” పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన కింద రూ. 3,900 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఏర్పడి7 నెలలు అవుతున్నా ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కారణంగా కోర్సులు పూర్తయిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోడంతో విద్యార్థులు చదువులు కొనసాగించలేక, పనులకు వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తుంటే దీన్ని వైయస్ ఆర్‌సీపీ ఏ మాత్రం సహించబోదు, పోరాడుతుందని తెలిపారు. విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసనగా “ఫిబ్రవరి 5న” విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి చిత్తూరు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రులు వైయస్ ఆర్ సీపీ నాయకులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మురళీకృష్ణ, రంగనాథ్, రాజారెడ్డి, ప్రహల్లాద, చెంగారెడ్డి, నరేష్, శ్యాంసుందర్ రాజ్, మండి సుధా, ఎర్రబల్లి శ్రీనివాసులు, చలపతి రెడ్డి, శ్యామ్, రెడ్డప్ప, ముజ్జు, హేమంత్ యాదవ్, గిరి రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ లక్షల డప్పులు -వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఈ నెల 7న హైదారాబాద్ లో జరిగే లక్షల డప్పులు -వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామక్రిష్ణ తెలిపారు. అభినవ అంబేద్కర్, మహాజన నేత మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు రొంపిచెర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల ఇన్చార్జిలు గిరిబాబు, నరేష్ వద్దేర, డాక్టర్ రఘునాథ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న నేపథ్యంలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్ లు చట్ట బద్ధత రాష్ట్రాలు చేసుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చిందన్నారు. తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ చట్ట బద్ధతకై వన్ మాన్ కమిషన్ చైర్మన్ ని ఏర్పాటు చేసిందని అన్నారు. వన్ మాన్ కమిషన్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలు తిరిగి మాదిగ, మాదిగ ఉపకులాల స్థితిగతుల పై విజ్ఞప్తి లను స్వీకరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధినేత మాదిగ, మాదిగ ఉపకులాల వైపు ప్రపంచం మొత్తం చూసే విధంగా ఫిబ్రవరి 07 న హైదరాబాద్ కేంద్రంగా లక్షల డప్పులు - వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామంలోని ప్రతీ ఇంటి నుండి డప్పు తీసుకుని తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుంగనూరు నియోజకవర్గం ఇన్చార్జి బి.నరసింహులు మాదిగ, సమన్వయకర్త, ఇంచార్జ్ డాక్టర్ రఘునాథ్, ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పీ నాయకులు వరగాని ప్రభాకర్, పుంగనూరు మండలాధ్యక్షుడు మాతంగి నాగభూషణం, పులిచెర్ల మండల ఇన్చార్జ్ మల్లరపు రవి, రొంపిచెర్ల మండల నాయకులు ఎమ్ఎస్పీ సుభాష్, ఓబులేసు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభివృద్ధికి అనుకూలంగా కేంద్ర బడ్జెట్

**- బిజెపి సీనియర్ నాయకులు. చిట్టిబాబు కొల్లా**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చే ఉందని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా అభిప్రాయపడ్డారు. ఇన్కమ్ టాక్స్ పరిధి 12 లక్షల వరకు పెంచడం, వ్యవసాయ రంగంలో సంస్కరణలు చేపట్టడం, చిన్న తరహా పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం, మహిళా సాధికారతకు స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇవ్వడం, పాఠశాల విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం ప్రధానమైనటువంటి అంశాలు. దీంతోపాటు ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం , అమరావతి నిర్మాణాలకు నిధులు కేటాయించడం, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, విశాఖ కోర్టుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం, రాబోయే కాలంలో ఏడు విమానాశ్రయాలను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం, రోడ్ల వంతెనల నిర్మాణానికి బడ్జెట్లో కేటాయింపులు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ప్రాధాన్యతనిచ్చిందని, స్థూలంగా చూస్తే ఈ బడ్జెట్ వికసిత భారత్ కు, వికసిత ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలమైన బడ్జెట్. ప్రధాని నరేంద్ర మోడీ కి, ఆర్థిక మంత్రి సీతారామన్‌కి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు.

## పంటపొలాలపై ఏనుగు ల స్వైర విహారం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ అయ్యగారిపల్లె కు చెందిన ఉప్పు జయనరసింహులు మరియు కొంతమంది రైతుల కు చెందిన 4 ఎకరాలు వరిపొలం ను తొక్కి నాశనం చేసాయి. రైతుపొలం పంటపెట్టాలంటే మొత్తం భారీగా పెట్టుబడితో కూడుకున్నవిషయం. అలాంటిది ఏనుగులు పంటనాశనం చేయడం తో రైతుల ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

**అధికారుల విజ్ఞప్తి:** ఏనుగుల సంచారం ఉండటం తో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఏనుగు లు వున్నచోటకి ఎట్టిపరిస్థితి లో వెళ్ళకూడదని తెలిపారు. ఏనుగు ల దగ్గర కు వెళ్లి తరిమె ప్రయత్నం చేస్తే ప్రతిఘటించి ప్రాణనష్టం కలిగించే అవకాశం ఉంది జాగ్రత్త గా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తపేట 14 వార్డులో దాహం తీర్చిన తేదాపా నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట 14 వార్డులో దాహం తీర్చిన తేదాపా నాయకులు.వివరాలలోకి వెళితే 14 వార్డు దళితవాడ కుర్మయిపురంలోని ప్రజలు నీరు లేక తీవ్ర ఇబ్బందిగా ఉండేది.ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావుకి నీటి సమస్య తీర్చాలని ఆదేశాలు ఇవ్వడంతో మునిసిపల్ సిబ్బంది నూతన నీటి కొళాయిలు బిగించి ప్రజలకు నీరు అందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు త్వరలో నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి వేయించి.శాశ్వతంగా నీటి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కి, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంకి మరియు రాజ్ కుమార్ కి, సతేంద్ర శేఖర్ కి,కొత్తపేట ఇంచార్జ్ అప్పులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదాపా నాయకులు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మునెప్ప 15వ పార్టీ అధ్యక్షులు సుకుమార్ ,బూతు ఇంచార్జ్ రాహుల్, మనోహర్, నవీన్, వాటర్ మెన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.17 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు భూమి చేసిన ఎమ్మెల్యే



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** వావిల్‌తోట దళితవాడలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం వావిల్ తోట గ్రామానికి విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌కి స్థానిక నాయకులు గంగారపు గోపి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రాయితీపై రైతు శ్రీనివాసులు నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎమ్మెల్యే మురళీమోహన్ గారు ప్రారంభించారు. అదేవిధంగా దళితవాడలో సుమారు రూ. 17 లక్షల వ్యయంతో నిర్మించబోతున్న డ్రైనేజీ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వం దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, గోకులం షెడ్లను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. "ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సమర్థమైన మురుగు నీటి వ్యవస్థ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఈ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ప్రత్యేక అధికారి డాక్టర్ సుబ్రమణ్యం, పూతలపట్టు మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, ఇంఛార్జ్ ఎపివో సంధ్యరాణి, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని డివైడర్లు, కూడళ్ళ లో జరుగుతున్న సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని సుబ్బలక్ష్మి కూడలి, రామానుజ కూడలి, లీలామహల్ కూడలి, తదితర ప్రాంతాల్లో సుందరీకరణ పనులు, గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియం పనులను, పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని కూడళ్లు, డివైడర్ల లో రంగు రంగుల పూల మొక్కలు నాటి, పచ్చదనం పెంచాలని అన్నారు. అన్ని చోట్ల గోడలకు అందమైన చిత్రాలు, పెయింటింగ్ వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గొల్లవానిగుంట వద్ద నిర్మించిన క్రికెట్ స్టేడియం ను పరిశీలించారు. పెండింగ్ ఉన్న పనులు అన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే ప్రహరీ గోడలకు రంగులు వేయించి, చుట్టూ మొక్కలు నాటాలని సూచించారు. పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ ను పరిశీలించి గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో మార్పులు, చేర్పులు సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ.లు రాజు, రమణ, ఏఈకామ్ ప్రతినిధులు బాలాజీ, అనిల్, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధి స్వామి, తదితరులు ఉన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో డాలర్స్ దివాకర్ రెడ్డి భేటీ



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా మంత్రి శ్రీకాళహస్తి నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ తో కలసి డాలర్స్ దివాకర్ రెడ్డి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తో కలిసి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలు, పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం, తో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో దివాకర్ రెడ్డి భేటీ అయ్యారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని డి మెస్ నందు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు.శనివారం డి మెస్ ను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా బండి చలపతి, యూనివర్సిటీ కార్యదర్శి



చంద్రనాయక్, మాట్లాడుతూ.. విద్యార్థులు సంక్రాంతి సెలవులకి వెళ్లి ముగించుకొని విశ్వవిద్యాలయంకి తిరిగి రాగా కేవలం రెండు మెస్ లోనే సైన్స్ ఆర్ట్స్ విద్యార్థులకి భోజన వసతులు ఏర్పాటు చేశారు.దీని వల్ల విద్యార్థులు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకి పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయకపోవడంతో వందలాది మంది విద్యార్థులు మెస్ లకు పోలేకపోతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మోసం చేస్తే యూనివర్సిటీ అధికారులు పేద విద్యార్థుల పొట్ట కొడుతూ చదువుకునే విద్యార్థులకి అన్నం కూడా పెట్టలేని పరిస్థితుల్లో పేరుపొందిన యూనివర్సిటీగా చెప్పుకునే ఉన్నత అధికారులు యొక్క విలాసవంతమైన జీవితాన్ని గడుపుకుంటూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు.మెస్ బిల్లులు కడితేనే మెస్ లో అనుమతి చేస్తామని చెప్పడం చాలా దారుణం అన్నారు. విద్యార్థుల సమస్యల కోసం ఫిబ్రవరి 5వ తేదీ నుండి పోరాటాలకి పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో శివ,హరి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు కోసం భూ ఆక్రమణ

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం కనమనంబేడు దళితులు సిపిఐ జెండాలు నాటి ఇళ్ల స్థలాల కోసం భూమిని ఆక్రమించి సదును చేశారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ మాట్లాడుతూ బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 252,253,254 లో ఉన్న భూమిని ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కనమనంబేడు దళితులు ఆక్రమించడం రెవెన్యూ అధికారులు భూమి ప్రభుత్వ అవసరాల కోసం భవనాల నిర్మించుకునేందుకు కావాలని చెబుతూ ఉన్నారని తెలిపారు. నెల రోజుల క్రితం కాళహస్తిలో కాపురం



ఉంటున్న ఒక పెత్తం దారి ఆ భూమికి కంచి వేయడం ఆ భూమి మండల రెవెన్యూ అధికారుల ఆఫీసు ఎదురుగానే వారం పది రోజులు పాటు కంచి వేస్తూ పనులు జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో దళితుల ఆగ్రహం చెంది సిపిఐ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటున్న ఎమ్మెల్యే తాహసిల్దార్ లను గోరావ్ చేసి నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. అధికారులు మేల్కొని వెంటనే దళితులకు పట్టాలు ఇవ్వాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో నేర్పాకకోట. కన మనంబేడు,కంచన పుత్తూరు. గాజుల పెళ్లూరు. మండలంలో ఇంకా అనేక గ్రామాలలో స్థానికేతరులు అనర్హులు. రాజకీయ బాధితుల పేరు తో ఫ్రీడమ్ ఫైటర్ పేరుతో రెవెన్యూ అధికారులకు లక్షలాది రూపాయలు లంచాలు ఇచ్చి బోగస్ పట్టాలు సృష్టించుకున్నార న్నారు. దళితులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల ఆక్రమించి గుడిసెలు వేస్తామన్నారు.